పేదల పాలిట ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

విశ్వంభర,ఎల్బీనగర్ : పేదల పాలిట ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని ప్రధాన కార్యదర్శి యస్. రామ చంద్ర రావు అన్నారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మహేశ్వర నియోజకవర్గం ఆర్.కె.పురం డివిజన్ చిత్రా లే అవుట్ పార్క్ లో వాకర్స్ క్లబ్ (301)చార్టర్ నెంబర్ (1465) ఎల్బీనగర్ ఆధ్వర్యంలో రాజ్యంగ,నిర్మాత, భారత రత్న, డా. బి ఆర్. అంబేద్కర్వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎస్. రామ చంద్ర రావు మాట్లాడుతూ సమాజ మార్పు కోసం ఒక వినూత్న మార్గం అవలంభించి, భారత దేశాన్నిభారీ వినాశనం నుండి కాపాడిన మహనీయుడు, రాజ్యాంగ నిర్మాత డా. ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు.1952లో కొలంబియా విశ్వ విద్యాలయం నుండి లా శాస్రం లో డాక్టరేట్ పొందిన అంబేద్కర్ సమాజంలో దళితలకు సముచిత గౌరవం, హక్కులూ గుర్తింపు ఇవ్వాలని ఉద్యమం ప్రారంభించి, ఒక జాతీయ కార్యానీకి శ్రీకారం చుట్టారు అని అన్నారు .దేశానికీ దేశ ప్రజలకు అయన చేసిన మహోన్నత మైన సేవలకు గుర్తింపుగా 1990 లో అత్యున్నత గౌరవ బిరుదు భారత రత్న ను ఇచ్చి జాతి సమైఖ్యత చాటింది అని అన్నారు.ఈ కార్యక్రమం లో చిత్ర లే అవుట్ వాకర్స్ సీనియర్ సభ్యులు, మహిళా వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

జంగయ్యకు సబితా రెడ్డి నివాళి

విశ్వంభర, మొయినాబాద్ : మొయినాబాద్ మండలం పెద్ద మంగళారం గ్రామానికి చెందిన జంగయ్య మరణం పట్ల మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.గుండె పోటుతో మృతి చెందిన జంగయ్య మృతదేహం వద్ద శనివారం రాత్రి సబితా రెడ్డి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనేక దశాబ్దాలుగా జంగయ్య తో తమ కుటుంబానికి ఉన్న అనుభందాన్ని గుర్తు చేసుకున్నారు. జంగయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు.నివాళులు అర్పించిన వారిలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంత్ రెడ్డి,మాజీ సర్పంచ్ కోట్ల నరోత్తం రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి,సీనియర్ నాయకులు కొత్త నర్సింహా రెడ్డి, మాధవ రెడ్డి, మహబూబ్ , మాణిక్య రెడ్డి, శ్రీధర్ గౌడ్, లక్ష్మి నారాయణ, నర్సింహ రెడ్డి, పరమేష్ ఉన్నారు.

అనంతపురం అర్బన్‌లో

ఆర్ఎంపీ ప్రాథమిక చికిత్స కేంద్రాల ఇష్టారాజ్యం

విశ్వంభర, అనంతపురం : అనంతపురం అర్బన్‌లో ఆర్ఎంపీ ప్రాథమిక చికిత్స కేంద్రాలు ఇష్టారాజ్యంగా నిర్వహిస్తున్నారు. ఎంబిబిఎస్ డాక్టర్ల స్థాయిలో వైద్య సేవలందిస్తున్న ఆర్ఎంపీ డాక్టర్లు పదవ తరగతి అర్హతతో ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్ కొనుక్కొని వ్యాపారాలు మొదలు పెడుతున్న ఆర్ఎంపీ డాక్టర్లు ఇదే తరహాలో ఓ ఆర్ఎంపి గౌతమి ప్రాథమిక చికిత్స కేంద్రంలో మగ్గం వర్క్ నిర్వహిస్తూ అదే షాప్ లోనే ప్రజలకు వైద్యం చేస్తున్న ఆర్ఎంపి వైద్యుడు వచ్చిన వారికి ఇంజక్షన్లు వేసి సెలైన్లు కూడా పెడుతున్నట్లు స్థానికుల సమాచారం ప్రశ్నించిన వారిని యూనియన్ తో మాట్లాడుకోండి మాకు యూనియన్ అండ ఉంది అంటూ చెప్పుకుంటున్నాడు అన్న స్థానికులు ఎవరో ఒకరు బలే అయ్యేంతవరకు ఈ ఆర్ఎంపి చికిత్స కేంద్రాలపై చర్యలు ఉండవా అనేది ప్రశ్నార్థకంగా మారింది? డబ్బుంటే రాత్రికి రాత్రి ఆర్ఎంపీ డాక్టర్లుగా చలామణి కావచ్చా త్వరలో మరిన్ని వివరాలతో మీ ముందుకి మరో కథనం.

కులనిర్మూలనతోనే నిజమైన ప్రజాస్వామ్యం

- అంబేద్కర్ చూపిన దారిలోనే తెలంగాణ ప్రభుత్వం
- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

విశ్వంభర, హైదరాబాద్ : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ మరియు దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కులవివక్ష దేశ అభివృద్ధికి అతిపెద్ద అడ్డంకి అని, దాన్ని నిర్మూలించడం ప్రజాస్వామ్య పరిరక్షణకు తప్పనిసరి కర్తవ్యమని పేర్కొన్నారు. సమాజంలో మళ్లీ తలెత్తుతున్న కులవాదపు ప్రమాదకర ధోరణులను తీవ్రంగా ఖండించిన మంత్రి అంబేద్కర్ చూపించిన శాస్త్రీయ దృక్పథం మాత్రమే ఈ దేశ భవిష్యత్తుకు నిజమైన దిక్సూచి అని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ మరియు దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు తన సందేశాన్ని విడుదల చేశారు.శతాబ్దాలుగా భారత సమాజాన్ని విభజించి, అణగదొక్కి, అభివృద్ధి అవకాశాలనుంచి దూరం చేసిన కులవ్యవస్థను అంబేద్కర్ నిర్భయంగా సవాలు చేసిన మహానుభావుడని మంత్రి కొనియాడారు కులంపై ఆధారపడి మనిషిని అవమానించే ఏ వ్యవస్థకూ ప్రజాస్వామ్యంలో స్థానం లేదని అంబేద్కర్ చూపించిన అసమాన ధైర్యం నేటి తరాలకు మార్గదర్శనమని అన్నారు.కులాంతర వివాహాలపై దాడులు, సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న విద్వేషపూరిత ప్రచారాలు, కులవాదానికి కొత్త రూపంగా కనిపిస్తున్న ప్రమాదకర పరిస్థితులను మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు.. రాజ్యాంగం ఇచ్చిన సమానత్వ హక్కులను నశింపజేయాలనే ప్రయత్నాలు సామాజిక వెనుకడుగు అని, వీటిని కఠినంగా ఎదుర్కొనాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం అంబేద్కర్ చూపిన విలువలే తమ అధికార పాలనకు పునాది అని మంత్రి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ మరియు దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న విద్య, ఉపాధి, సామాజిక రక్షణ రంగాల కార్యక్రమాలు అంబేద్కర్ కలల సాధన దిశలో ముందడుగు వేస్తోందని అన్నారు.ప్రతి వ్యక్తికి గౌరవం, ప్రతి పౌరునికి సమాన అవకాశాలు కల్పించడం తమ ప్రజా ప్రభుత్వాము కట్టుబడి ముందుకు సాగుతుందన్నారు.కులవివక్ష నిర్మూలన కోసం చట్టాలు ఉన్నప్పటికీ, సమాజంలో అవగాహన పెంపొందితేనే నిజమైన మార్పు సాధ్యమని మంత్రి వ్యాఖ్యానించారు.రాజ్యాంగ విలువలను బలపరచడం, అంబేద్కర్ చూపిన స్వేచ్ఛ, సమానత్వ తత్వాలను విద్యాసంస్థల్లోనే బోధించడం అవసరమని అన్నారు"కులం అనే సంకుచిత భావన పోయి, మనిషి మనిషిగా గౌరవం పొందే సమాజమే అంబేద్కర్ కల. ఆ దారిలో తెలంగాణ ప్రభుత్వం నిబద్ధతతో ముందుకు సాగుతోంది" అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పునరుద్ఘాటించారు.

నెహ్రూ, గాంధీ కుటుంబాలపై మోడీ కుట్ర

- మోడీది స్వార్థం అయితే నెహ్రూది నిస్వార్థం
- శ్రీరాముడి విగ్రహం ముందు పెట్టుకుని ఓట్లేయించుకుని ప్రధాని అయిన చరిత్ర మోడీ ది: జగ్గారెడ్డి

విశ్వంభర, హైదరాబాద్ : నెహ్రూ, గాంధీ కుటుంబాల త్యాగాలపై ప్రధాని నరేంద్ర మోడీ, బీజేపీ విషపూరిత కుట్రలు చేస్తున్నారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆరోపించారు. శనివారం గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో మోడీ బీజేపీ కాంట్రిబ్యూషన్ ఏముందని ప్రశ్నించారు. దేశ రాజకీయాల్లో నెహ్రూ ,గాంధీ కుటుంబాల ఉనికి ఉండొద్దనే ఏకైక ఎజెండాతో బీజేపీ పని చేస్తోందని అందువల్లే సోనియా గాంధీ ఈ విషయాన్ని సోనియా గాంధీ స్పష్టంగా చెప్పారన్నారు.ఒక కుటుంబాన్ని టార్గెట్ చేసుకోవడం మంచి సంప్రదాయం కాదని ఇలాంటి వాటికి ఫుల్ స్టాప్ పెట్టాలన్నారు. గాంధీ, నెహ్రూ చేసిన త్యాగాలు నేటి యువతరం తెలుసుకోవాలన్నారు. నెహ్రూ, గాంధీలపై మోడీ ఎన్ని రకాలుగా విమర్శలు చేసినా వారిది ఎప్పటికీ చరిత్ర అన్నారు. స్వాతంత్ర్యానికి ముందు ఈ దేశంలో రాజకీయాలు లేవని, మోడీ తాను ప్రధాని అయ్యేందుకే పని చేస్తే నెహ్రూ అలా కాదన్నారు. దేశానికి స్వాతంత్ర్యం కోసం పని చేశారన్నారు. మోడీది స్వార్థం అయితే నెహ్రూది నిస్వార్థం అన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆలోచనలను మా భుజాన మోస్తామన్నారు.నెహ్రూ కుటుంబం ఎప్పుడూ కుట్రా రాజకీయాలు చేయలేదన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడం కోసమే నెహ్రూ కుటుంబం పని చేసింది. దేశ ప్రజలు స్వేచ్ఛగా ఉండాలని నెహ్రూ కుటుంబం శాంతియుత పోరాటం చేసి స్వాతంత్ర్యం తీసుకువచ్చారు. స్వాతంత్ర్యం తీసుకువచ్చింది గాంధీనే.. ఇది చరిత్ర.. దీనిని ఎవరూ మార్చలేరు. అప్పుడు బీజేపీ లేదు కదా అందుకే నెహ్రూ కుటుంబంపై విమర్శలు చేస్తున్నారు. నెహ్రూ ప్రధాని కావాలని స్వాతంత్ర్యం పోరాటం చేయలేదు. నెహ్రూ ప్రధానిగా ఉండాలని ప్రజలు కోరుకున్నారు. ఆయన ప్రధాని అయిన తర్వాత ప్రణాళిక బద్ధంగా ఆర్థిక పురోగతికి ప్రాధాన్యం ఇచ్చారు' అని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు.

బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం

- తహసిల్దార్ వేణు గోపాల్

విశ్వంభర, సరూర్ నగర్ : బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం అని సరూర్ నగర్ తహసిల్దార్ వేణు గోపాల్ అన్నారు. శనివారము రంగారెడ్డి జిల్లా మహిళ , శిశు, వయవృద్ధుల దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బాల్య వివాహాల వ్యతిరేక ప్రచార రథాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వేణు గోపాల్ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు బాలికలు, 21 సంవత్సరాల్లోపు బాలురకు వివాహాలు చేస్తే బాల్యవివాహాల నిరోధక చట్టం 2008 ప్రకారం చర్యలు ఉంటాయని తెలిపారు. చిన్న వయసులో పెళ్లి పెద్ద ప్రమాదకరమని తెలిపారు.బాల్య వివాహాలను అరికట్టి భారత భవిష్యత్తును కాపాడుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డిసిపిఓ ప్రవీణ్, సిడిపిఓ రేణుక, సూపర్వైజర్లు సావిత్రి ,గీత, చంద్ర పావని, శోభలత, సరిత, మంగ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలీలు సత్తా చాటాలి

- రాపోలు

విశ్వంభర, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పలు విడతలలో చేపట్టిన స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలలో పద్మశాలీలు సత్తా చాటాలని తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు తుర్క యంజాల్ లోని వారి ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలీలు అంత మీ మీ గ్రామాలలో వార్డ్ మెంబర్ నుండి సర్పంచ్ వరకు ఎన్నికలలో పోటీ చేసి విజయం సాధించే దిశగా సంఘటితమై సమన్వయం తో కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీసీ రాజ్యాధికారం దిశలో బీసీలలో అగ్రబాగమైన పద్మశాలీలు అన్ని బీసీ , జనరల్ స్థానాల్లో పెద్ద ఎత్తున పోటీ చేసి స్థానిక సమరానికి రాజకీయాలకు పునాది రాయి అవ్వాలని వారు అన్నారు. రాష్ట్రం లో పద్మశాలి సామాజిక వర్గపు జనాభా సుమారు పాతిక నుండి ముప్పై లక్షల మధ్య ఉంటుంది. కానీ ప్రభుత్వం సర్వేలో తప్పుడు గణాంకాలతో మన సంఖ్య తక్కువగా చూపించారు. కావాలని చేసిన చర్యగా ఆనాడే ప్రభుత్వానికి తెలియ చేయడం జరిగింది. ఇంత జనాభా ఉండి రాజకీయంగా మన ఎదుగుదల సరిగా లేని కారణం ఏమిటనీ ప్రశ్నించారు. చదువుకున్న యువతి యువకులు విద్యార్థులు ముందుకు రాకపోవడం, ఇప్పుడు వచ్చిన మంచి అవకాశాన్ని యువత, సామాజిక వర్గం రాజకీయ అరంగేట్రం చేసి రాజకీయ రంగం లో మన బలాన్ని నిరూపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉద్ఘాటించారు. గ్రామాలలో జరిగే ప్రతి కార్యక్రమం పద్మశాలీలు పాల్గొనాలి. సామాజిక సేవలో ముందుండాలి. అన్ని సామాజిక వర్గాల వారితో మమేకమై సంఘీభావంగా ఉండాలిఅప్పుడే మన రాజకీయ ఎదుగుదలకు దోహద పడతాయి.మనం రాజకీయంగా లేకపోవడం వలన మన సమాజం తీవ్రంగా నష్టపోతుంది. యావత్తు సామాజిక వర్గానికి నా మాటలను మీరు భాద్యతగా చేపడుతారని రాష్ట్రంలో ప్రతి గ్రామానికి జరిగే గ్రామ సర్పంచ్ , వార్డ్ మెంబర్ గా పద్మశాలి వారిని గెలిపించే భాధ్యత స్థానిక పద్మశాలి సంఘాలు ,చేనేత సహకార సంఘాలు , చేనేత కార్మిక సంఘాలు వీరికి తోడుగా పద్మశాలి యువత భాద్యతలు తీసుకొని ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి జెల్ల రఘు ,గ్రేటర్ హైదరాబాద్ చేనేత ఐక్య వేదిక అధ్యక్షులు ఏలే మహేష్ నేత , ఉపాధ్యక్షులు చెరుకు విజయ్ , కోశాధికారి బండ తిరుమల వార ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ కోసం ఎవరూ ఆత్మహత్య చేసుకోవద్దు

విశ్వంభర, అంబర్ పేట : బీసీ రిజర్వేషన్ కోసం ఎవరూ ఆత్మహత్య చేసుకోవద్దని పిలుపునిచ్చారు. బీసీ యువకుడు సాయీఈశ్వర్ చారి మరణానికి సంతాపం తెలిపి, కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటామన్న రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఎంపీ వి.హనుమంతరావు ఆధ్వర్యంలో శనివారం అంబర్‌పేట శ్రీరమణ చౌరస్తాలో బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. మాజీ ఎంపీ విహెచ్, డిసిసి అధ్యక్షుడు మోత్ రోహిత్ ముదిరాజ్, పీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్‌లు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు అర్పించి నివాళులర్పించారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే చిత్తశుద్ధితో ఉందని, రాబోయే రోజుల్లో బీసీలదే రాజ్యాధికారమని పేర్కొన్నారు.వి.హనుమంతరావు, పీసీసీ జనరల్ సెక్రటరీలు కత్తి వెంకటస్వామి మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయం, రాహుల్‌గాంధీ ప్రధాని అవుతారని, బీసీ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చి పార్లమెంట్‌లో ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధు సత్యం, ఒట్టికూటి రామారావు, రాష్ట్ర కాంగ్రెస్ లింగుఇస్టిక్ సెల్ చైర్మన్ రాజేష్ అగర్వాల్, పిసిసి కార్యదర్శులు లక్పత్ యాదగిరిగౌడ్, తొలుపునూరి క్రిష్ణగౌడ్, మాజీ కార్పొరేటర్లు నారాయణ స్వామి, దిడ్డి రాంబాబు, గరిగంటి రమేష్, పులి జగన్, సత్తిబాబుగౌడ్, గడ్డం శ్రీధర్, కోట అనిల్, రావుల సుధాకర్, ఫరీద్, లక్ష్మణ్ , భగవాన్, ప్రభాకర్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో గల విగ్రహం వద్ద ఆర్కేపురం డివిజన్ అధ్యక్షులు పెండ్యాల నగేష్ ఆధ్వర్యంలో పార్టీశ్రేణులు నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయాలు, వారు రచించిన రాజ్యాంగ విలువలను కాపాడుతూ సమాజం పట్ల భా ధ్యతగా మెలగాలని ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ ఆయచితం శ్రీధర్ , ప్రధాన కార్యదర్శి సిద్దగోని వెంకటేష్ గౌడ్, నాయకులు సునీత రెడ్డి, మురళీధర్ రెడ్డి, శంకర్, మర్రి సత్యనారాయణ రెడ్డి, సంతోష్, బండారి మల్లేష్, వెంక టేష్, రామకృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

- విశ్వంభర, ఎల్బీనగర్

మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని లెక్చరర్స్ కాలని నివాసితుల సంక్షేమ సంఘ మొదటి అంతస్తు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి . కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి,మాజీ అధ్యక్షులు జగదీష్ యాదవ్,యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి,కాలనీ అధ్యక్షులు కొప్పుల శ్రీనివాస్ రెడ్డి,ఉపాధక్షులు భీమిడి వెంకట్ రెడ్డి,రవికుమార్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య,రామస్వామి గౌడ్,సంయుక్త కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి,సుదర్శన్,కోశాధికారి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

- విశ్వంభర, ఎల్బీనగర్

మంత్రి దామోదర్ రాజనర్సింహకు జన్మదిన శుభాకాంక్షలు

విశ్వంభర, పటాన్ చెరువు : రాష్ట్ర రాజకీయాల్లో, సామాజిక సేవలో , ప్రజా సంక్షేమంలో విశిష్ట స్థానం సంపాదించిన డాక్టర్ దామోదర్ రాజనర్సింహ పుట్టినరోజు సందర్భంగా పటాన్‌చేరు ప్రాంతానికి చెందిన డాక్టర్ జజ్జారిప్రశాంత్(అనస్థీషియా), పటాన్ చెరువు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పీటర్ జైపాల్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రజల కోసం ఆయన చేసిన సేవలు, అభివృద్ధి గుర్తు చేశారు. డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సేవలు, అత్యవసర వైద్యం, పేదలకు వైద్య సహాయం అందించే కార్యక్రమాల్లో మా బృందం ఎల్లప్పుడూ ముందుంటుంది. వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారం మాకు బలాన్ని ఇస్తుంది అని చెప్పారు.

రెండేళ్ల రేవంత్ రెడ్డి పాలన..

కోదండరాం ఇచ్చిన మార్కులివే

విశ్వంభర, తెలంగాణ బ్యూరో : రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డి పాలనకు తాను డిస్టింక్షన్‌తో మార్కులు వేస్తున్నట్లుగా తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరాం తెలిపారు. ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల్లో కొన్నింటిని మరింత మెరుగు పర్చుకోవాలన్నారు. శనివారం కోదండరాం 'దిశ'తో ప్రత్యేకంగా మాట్లాడుతూ.. ఓడిపోయిన తర్వాత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రజల్లోకి రాకపోవడంపై ఆయన స్పందిస్తూ కేసీఆర్ రాజకీయ శైలి అలాగే ఉంటుందని, తాను అమలు పర్చే రాజకీయ వ్యూహాలను ఒక దగ్గర కూర్చొని నిర్వహించే వైఖరి మొదటి నుంచి ఆయనకు ఉన్నదన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి మాట్లాడితే తెలంగాణ రాజకీయాల్లో మంచి వాతావరణం నెలకొంటుంది. కవిత కేసీఆర్ ఫ్యామిలి నుంచి బయటకు రావడం ఆ పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలను చూపెడుతోందని, ఆమె ప్రశ్నలకు బీఆర్ఎస్ నేతలే సమాధానం చెప్పాలన్నారు. తమ పార్టీ కాంగ్రెస్ కు మిత్రపక్షంగా ఉన్నదని, రాబోయే ఎన్నికల్లో తమకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నామని, నామినేటెడ్ పదవులు కూడా ఇస్తారనే తమ పార్టీ శ్రేణులు భావిస్తున్నాయని కోదండరాం తెలిపారు. తుమ్మడిహట్టి దగ్గర ప్రాజెక్టు నిర్మిస్తామని ప్రభుత్వం చేపట్టం సరైనదేనని, కూలిన మేడిగడ్డ మరమ్మత్తులు నిపుణుల సూచనల మేరకు ప్రభుత్వం చేపట్టాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన హైడ్రాతో చెరువుల పునరుద్ధరణ జరుగుతోందని, ప్రజల్లోనూ దీనిపైన మరింత అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. ఇక మూసీ ప్రక్షాళనలో కూల్చివేతల కంటే అక్కడ నివసిస్తున్న ప్రజలకు పునరావాసం, ప్రక్షాళన మంచిదే అన్న భరోసా కల్పించి ఉంటే ఆ ప్రాజెక్టు ఉద్దేశం ప్రజలకు అర్థం అయ్యేదని, అలా జరగకపోవడంతో గందరగోళం నెలకొన్నదని కోదండరాం చెప్పారు. హిల్ట్ పాలసీ ఉద్దేశం మంచిదేనని, ఆ పాలసీ ద్వారా కాలుష్యకారక పరిశ్రమల తరలింపు జరుగుతుందని, ఆ భూములను ప్రజా వినియోగంలోకి తీసుకురావొచ్చారన్నారు. బీసీ రిజర్వేషన్ల అమలు ఇప్పుడు కేంద్రంలోని బీజేపీ బాధ్యతగా ఉందన్నారు. బీసీ రిజర్వేషన్లపైన రాష్ట్ర ప్రభుత్వం తన పరిధి మేరకు వ్యవహరించిందని, 9వ షెడ్యూల్ లో చేర్చే అంశాన్ని బీజేపీ తీసుకోవాలన్నారు. బీసీ రిజర్వేషన్లలో నెలకొన్న సందిగ్ధత వాతావరణం ఎక్కువ కాలం కొనసాగడం సరికాదని, బీసీల్లో భరోసా కలిగించే విధంగా రాజకీయ పార్టీలు వ్యవహరించాలని కోదండరాం సూచించారు.



భారత రాజ్యాంగ పితామహుడు డా.బి.ఆర్.అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కామినేని కూడలి వద్ద ఉన్న వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,సీనియర్ నాయకులు ఓరుగంటి వెంకటేష్,డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి,నర్సింహారావు,రుద్ర యాదగిరి,నర్సింహా గౌడ్,చంద్రమౌళి,సల్వాచారి తదితరులు పాల్గొన్నారు. (విశ్వంబర, ఎల్బీనగర్)